నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భోజన+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122. NT-314452

KONICA MINOLTA SVS 12 YEARS
AUTHORIZED DEALER FOR KONICA MINOLTA
SPECIAL PRICE'S ON 45PP,55PPM,65PPM MONO MACHINES

WISH YOU A VERY HAPPY DIWALI.
PURCHASE ANY 45PPM TO 65PPM MACHINES & GET A SPECIAL GIFT BOX
7658941464, 6281676611
SVS TECHNOLOGIES
UMAKANTH COMMERCIAL COMPLEX,2ND FLOOR, OPP BHANDAN BANK, EAST MARREDPALLY
WWW.SVSTECHNOLOGIES.NET

పాస్ పోర్ట్ పోయినది

★నా పేరు కందకట్ల సంతోష్ కుమార్ S/o రాములు, చిరునామా: 14-126/6-2/A/1, గ్రీన్‌సిటీ, మంచిర్యాల్, నాయొక్క పాస్‌పోర్ట్ నెం. F3308866 5 రోజుల క్రితం మంచిర్యాల్ బస్టాండ్ ప్రాంతంలో పోయినది. దొరికిన వారు సంప్ర|| 9866113812, 7799602984. NTK-316048

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆదిలాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

# అబద్ధాల రేవంత్

- రాంచంద్రారెడ్డి మాలో ఒకరికి టికెట్ ఇవ్వమన్నారు..
- కంది శ్రీనివాస్‌రెడ్డికి ఇవ్వమన్నారనేది తప్పుడు ప్రచారం
- కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన సాజిద్‌ఖాన్, సుజాత, సంజీవ్‌రెడ్డిల డిమాండ్

ఆదిలాబాద్, నవంబర్ 9 ( నమస్తే తెలంగాణ) : టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రాజకీయ వ్యభిచారిగా వ్యవహరిస్తున్నారు.. టికెట్లు అమ్ముకుంటూ రాజకీయ బ్రోకర్‌గా మారాడని ఆదిలాబాద్‌లో ఇటీవల కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన నాయకులు సాజిద్‌ఖాన్, గండ్రత్ సుజాత, సంజీవ్‌రెడ్డి మండిపడ్డారు. గురువారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఆదిలాబాద్ పర్యటనకు వచ్చిన రేవంత్ రెడ్డి సీనియర్ నాయకుడు దివంగత రామచంద్రారెడ్డి ఫొటోకు ప్రచార సభలో కనీసం నివాళులర్పించలేదన్నారు. ఏఐసీసీ నాయకులు మల్లికార్జున్ ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్‌గాంధీలు రామచంద్రారెడ్డి కుటుంబ సభ్యులను ఫోన్‌లో పరామర్శిస్తే ఆదిలాబాద్‌కు వచ్చిన టీపీసీసీ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి ఇంటికి వచ్చి కుటుంబ సభ్యులను కనీసం పరామర్శించలేదన్నారు. ఆదిలాబాద్‌లో కంది శ్రీనివాస్‌రెడ్డిని గెలిపిస్తానని రామచంద్రారెడ్డి ఏనాడు చెప్పలేదని, అన్ని అబద్ధాలు మాట్లాడారు. ఆయన తమ ముగ్గురిలో ఎవరికైనా టికెట్ ఇవ్వమన్నారే తప్ప కంది శ్రీనివాస్ రెడ్డికి వద్దని చెప్పారని నేతలు తెలిపారు. ఈ విషయంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి హైదరాబాద్ పెద్దమ్మగుడిలో, కంది శ్రీనివాస్ రెడ్డి ఆదిలాబాద్ గుడిలో ప్రమాణం చేయాలని వారు సవాల్ విసిరారు. ఈ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ టికెట్లను అమ్ముకున్నారని అధికారంలోకి రాకముందే దోపిడి ప్రారంభించారన్నారు. బోథ్ టికెట్ మార్పు విషయం ఇందుకు నిదర్శనమని తెలిపారు. ఆదివాసీ నాయకుడు వన్నెల అశోక్‌కు టికెట్ కేటాయించి బీఫాం ఇవ్వకుండా మరో వ్యక్తికి ఇచ్చారని, 11 రోజుల ప్రచారం నిర్వహించిన ఆయనను పక్కన పెట్టారన్నారు. తుపాకీ, కత్తులు లేకుండా హత్యలు చేసే వ్యక్తి రేవంత్ రెడ్డి అని అన్నారు. కష్టకాలంలో పార్టీ జెండాను మోసిన వారిని కాదని టికెట్లు అమ్మిన రేవంత్‌కు ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామన్నారు. నేడు ఇండిపెండెంట్ అభ్యర్థిగా సంజీవ్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేయనున్నట్లు నాయకులు పేర్కొన్నారు.

# ఆర్వో కార్యాలయం సందర్శన



నామినేషన్ల దాఖల అంశాలను అడిగి తెలుసుకుంటున్న పరిశీలకుడు జీబీ పాటిల్

ఎదులాపురం, నవంబర్ 9 : అసెంబ్లీ ఎన్నికల కోసం జిల్లా సాధారణ పరిశీలకుడు జీబీ పాటిల్ గురువారం జిల్లాకు చేరుకున్నారు. ఆదిలాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, అదనపు కలెక్టర్ ఖుష్బూగుప్తతో కలిసి ఆయనకు పూలమొక్కను అందించి స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కేంద్రంలోని రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని సందర్శించారు. నామినేషన్ల దాఖలు, తదితర అంశాలను జిల్లా ఎన్నికల అధికారి, ఆర్వోలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట అధికారులు ఉన్నారు.

## నగదు స్వాధీనం

భైంసాటౌన్, నవంబర్ 9 : భైంసా మండలంలోని మాటేగాం టోల్‌ప్లాజా తనిఖీ కేంద్రం వద్ద రూ. 1,79,500 నగదును స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ ఎస్‌ఐ శ్రీకాంత్ తెలిపారు. మహారాష్ట్ర బలిరాంపూర్‌కు చెందిన షేక్ అర్బస్ తన వాహనంలో నగదును తీసుకెళ్తుండగా, ఎటువంటి ఆధార పత్రాలు లేకపోవడంతో స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. తనిఖీల్లో ఎస్ఎస్‌టీ, బీఎస్ఎఫ్ టీంలు పాల్గొన్నారు.

# సమన్వయం చేసుకుంటూ పని చేయాలి



మాట్లాడుతున్న అంతర్రాష్ట్ర అటవీ శాఖ జిల్లా అధికారులు

ఎదులాపురం, నవంబర్ 9 : మహారాష్ట్ర నుంచి తెలంగాణ సరిహద్దులోని గ్రామాలకు అక్రమ కలప రవాణా జరుగుతుందని ఇందుకోసం అటవీ శాఖ అధికారులు సమన్వయం చేసుకుంటూ దాడులు చేసి కేసులు నమోదు చేయాలని ఆదిలాబాద్ డీఎఫ్‌వో ప్రశాంత్‌పాటిల్ (ఐఎఫ్ఎస్) అన్నారు. గురువారం ఆదిలాబాద్‌లోని అటవీ శాఖ సమావేశ మందిరంలో మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాల అంతర్రాష్ట్ర సరిహద్దు అధికారుల సమన్వయ సమావేశం నిర్వహించారు. మహారాష్ట్ర పాండ్రకౌడ డీఎఫ్‌వో జగ్తాప్(ఐఎఫ్ఎస్), కిన్వాట్ డీఎఫ్‌వో రాంకిషన్ యాదవ్, ఆదిలాబాద్ ఎఫ్‌డీవో బర్సోబా, ఎఫ్ఆర్వో గులాబ్ సింగ్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇరు రాష్ట్రాల డీఎఫ్‌వోలు మాట్లాడుతూ మహారాష్ట్ర నుంచి తెలంగాణలో గుర్తించిన గ్రామాల్లో కలప రవాణా అవుతుందన్నారు. గుర్తించిన గ్రామాల్లో ఉమ్మడిగా దాడులు చేయాలన్నారు. స్మగ్లర్ల దాడులను అరికట్టేందుకు, సమస్యాత్మక ప్రాంతాల్లో ఇరు రాష్ట్రాల అధికారులు కలిసి పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి సమాచారం తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా చెక్‌పోస్టుల్లో నిఘా పెంచాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అలాగే పులుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. తిప్పేశ్వర్ నుంచి తెలంగాణలో భీంపూర్, పెన్‌గంగ పరివాహక ప్రాంతాల్లో ప్రవేశిస్తున్నారు. రక్షణ చర్యలో భాగంగా వాటికి నీటి, గడ్డిమైదానాలు, వసతులు కల్పించాలన్నారు. సమావేశంలో కిన్వాట్, తిప్పేశ్వర్, బోదడి, పాండ్రకౌడ, ఇచ్చోడ, బేల, మాండ్వి, పటాన్‌బోరి, భైంసా ఎఫ్ఆర్వోలు, ఎన్‌జీవోలు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్‌కు వచ్చిన పోలీస్ అబ్జర్వర్ అశోక్ గోయల్



పోలీస్ అబ్జర్వర్ అశోక్ గోయల్‌కు పూలమొక్కను అందజేస్తున్న ఆదిలాబాద్ ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి

ఎదులాపురం, నవంబర్ 9 : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బుధవారం రాత్రి ఆదిలాబాద్ జిల్లాకు మధ్యప్రదేశ్ భూపాల్‌కు చెందిన ఐజీ అశోక్ గోయల్ ఐపీఎస్ పోలీస్ అబ్జర్వర్‌గా వచ్చారు. గురువారం ఆదిలాబాద్ ఎస్పీ డీ ఉదయ్ కుమార్ రెడ్డి పూలమొక్కను అందజేసి ఆయనను సాదరంగా ఆహ్వానించారు. అనంతరం అధికారులు జిల్లా శాంతి భద్రతల నిర్వహణ, అంతర్రాష్ట్ర, జిల్లాలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులు, ఇప్పటి వరకు జిల్లాలో పట్టుబడిన అక్రమ సరుకు, డబ్బు, మద్యం, ఎన్నికల సమయంలో కేంద్ర బలగాల వినియోగింపు సమస్యాత్మక ప్రాంతాల పోలింగ్ కేంద్రాలు ప్రత్యేక చర్యలపై చర్చించారు.

# 59 కేసులు..మద్యం, నాటుసారా స్వాధీనం

ఎదులాపురం, నవంబర్ 9 : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆదిలాబాద్ జిల్లాలో ఇప్పటి వరకు 59 కేసులు నమోదు చేసి రూ.69,93,500 విలువ గల మద్యం, నాటుసారాను స్వాధీనం చేసుకున్నామని జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ జీ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇప్పటి వరకు దాడులు చేసి స్వాధీనం చేసుకున్న వాటికి సంబంధించిన వివరాలు గురువారం వెల్లడించారు. 147 లీటర్ల గుడుంబా, 8 కిలోల గంజాయి, 342 గంజాయి మొక్కలు ,12 లీటర్ల మద్యం, 250 కిల్లోల పటిక, 4 ద్విచక్రవాహనాలు, ఒక ఆటోను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఇందులో 17 మందిపై 59 కేసులు నమోదు చేశామని తెలిపారు. 3.340 లీటర్ల కల్లు, 2006 లీటర్ల కల్తీకల్లు, 23.900లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశామని పేర్కొన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా సిబ్బందితో కలిసి పకడ్బందీగా నిఘా ఏర్పాటు చేశామన్నారు. అనంతరం ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్ఐ బీ గజేందర్ మాట్లాడుతూ అక్రమ మద్యం, ఇతర సమాచారాన్ని 1800 425 2523 నంబర్‌కు ఇవ్వవచ్చని తెలిపారు.



తలమడుగు మండలం కొసాయిలో స్వాధీనం చేసుకున్న గంజాయి మొక్కలతో జిల్లా అధికారులు,సిబ్బంది

## బీఆర్ఎస్‌లో చేరిన సోమేశ్వర్



మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన సోమేశ్వర్

బోథ్, నవంబర్ 9 : బీజేపీకి చెందిన ఆదిలాబాద్ జిల్లా యువమోర్చా కన్వీనర్, పార్లమెంట్ సోషల్ మీడియా కన్వీనర్ వెండి సోమేశ్వర్ గురువారం హైదరాబాద్‌లో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బీజేపీలో నిజమైన కార్యకర్తలకు గుర్తింపు లేదన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న బీసీ వ్యక్తిని తొలగించి పార్టీ అధికారంలోకి వస్తే బీసీ ముఖ్యమంత్రి చేస్తామనడంలో అర్థం లేదన్నారు. బోథ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్ గెలుపు కోసం సైనికుడిలా పని చేస్తామని తెలిపారు.

## కనీస మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయాలి

ఎదులాపురం, నవంబర్ 9 : కనీస మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని ఆదిలాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ శ్యామలాదేవి అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో 2023-24 వానకాలం ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు కనీస మద్దతు ధర క్వింటాల్‌కి ఏ-గ్రేడ్ రకం రూ.2203, సాధారణ రకం రూ.2183తో కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. మద్దతు ధర, తేమ, నాణ్యత ప్రమాణాలు, తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం పోస్టర్‌ను విడుదల చేశారు. సమావేశంలో పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ జే సుధారాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి టీ శ్రీనివాస్, జిల్లా వ్యవసాయాధికారి పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.